పార్లమెంట్ అభ్యర్థి రాగిడిని కలిసిన కార్పొరేటర్

లక్ష్మారెడ్డికి స్వీటు తినిపిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

రామంతాపూర్, మార్చి 18: మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని చిలుకానగర్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

'రాగిడి'ని కలిసిన పార్టీ శ్రేణులు

నేరేడ్‌మెట్: మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని సోమవారం వినాయక్‌నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రమౌలి, శ్రీనివాస్ రెడ్డి, ఎం.గోపాల్, శేఖర్, వెంకటేశ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం


స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్నవేదపండితులు

కీసర, మార్చి 18: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి గర్భాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివభక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం తరుపున ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

ఉప్పల్ డీసీకి ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ చేతన

రామంతాపూర్, మార్చి 18 : హబ్సిగూడ డివిజన్‌లోని ఎస్ఆర్ అపార్టుమెంట్ వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ సోమవారం కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ డీసీ ఆంజనేయులు,టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలోఅధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. స్పందించిన డీసీ చర్యలు తీసుకుంటామమని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నర్సింహారెడ్డి,ప్రధాన కార్యదర్శి కీర్తన,నాయకులు సుమన్‌రావు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

చెరువులను కబ్జా చేస్తే సహించం

తూంకుంట చెరువుకు ఎఫ్‌టీఎల్ హద్దులు ఏర్పాటు చేస్తున్న ఇరిగేషన్, మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు

శామీర్‌పేట,మార్చి18: చెరువులను కబ్జా చేస్తే సహించేది లేదని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. పెద్ద చెరువుకు ఎఫ్‌టీఎల్ ఏర్పాటు చేయాలనే అధికారుల ఆదేశాల మేరకు సోమవారం చెరువును సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని తూంకుంట పెద్ద చెరువుకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టీపీవో కరుణాకర్, ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్, ఆర్ఐ కుమార్, సర్వేయర్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న జాతర

సోమారంలో బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

మేడ్చల్ రూరల్, మార్చి 18: మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో సోమవారం మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం మల్లికార్జున స్వామి కల్యాణం, ఒగ్గ కథలు, అగ్నిగుండాలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కుమార్ యాదవ్, నాయకులు, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం..

మల్కాజిగిరి, మార్చి 18: ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో శ్రీసాయి సూర్య లోటస్ స్పాండ్, రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీల్లో పారిశుధ్య పనులను రోజువారీగా నిర్వహించాలని కోరుతూ డీసీకి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీల్లో పారిశుధ్య పనులను రోజు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల్లో డ్రోన్‌తో రసాయనాలను చల్లిస్తామని అన్నారు. కాలనీల్లో సాయంత్రం ఫాగింగ్ చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, సతీష్, శ్రీనివాస్‌రావు, రాజుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో వినతి పత్రం స్వీకరిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- పలు బస్తీల్లో ఎమ్మెల్యే 'మర్రి' పాదయాత్ర
- సమస్యలు అడిగి తెలుసుకున్న రాజశేఖరెడ్డి
- పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

నీబీఎన్ కాలనీలో మహిళలతో కలిసి పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, మార్చి 18: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం సీబీఎన్ కాలనీ, భూపేష్‌నగర్, కిందిబస్తీ, కుమ్మరి బస్తీ, మంగల్‌బస్తీ, కల్వర్లి లైన్, యాప్రాల్‌లలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మీనతో కలిసి పాదయాత్ర చేస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక్కొక్క కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈమేరకు సీబీఎన్ కాలనీలోని వాంబే గృహాలకు తాగునీటి కనెక్షన్లు ఇవ్వాలని, మురుగు నీటి నిర్వహణ, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటుచేసిన విద్యుత్ వైర్లు సరిచేయాలని, ఎవరికి వారికి విద్యుత్ మీటర్లను ఏర్పాటు, బాక్స్‌డ్రైన్ నిర్మాణం, కమ్యునిటీహాల్ నిర్మాణం చేయించాలని కోరారు. కిందిబస్తీ, కుమ్మరిబస్తీ, మంగలిబస్తీల్లో సీసీ రోడ్డును వేయించాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, కల్వరి లైన్ యాప్రాల్‌లో ముస్లిం శ్మశానవాటిక, మసీద్‌కు ప్రహరీని నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, నాదృష్టికి వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, జీకే హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి, కరంచంద్, రమేశ్, శివకుమార్, శంకర్ రావు, శ్రీనివాస్, శ్యామ్, సాధిక్, రఫిక్, ఆరిఫ్, గౌస్, నరేశ్, రాంచందర్, శివ, శోభారాణి, రుబీనా, నవనీత తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ప్రిన్సిపాల్ సునీత

రామంతాపూర్,మార్చి 18: ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రిన్సిపాల్ సునీత సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో నాలుగు రూంలలో 300 మంది డిగ్రీ విద్యార్థులతో కళాశాల నడుపుతున్నామన్నారు.గతంలో డిగ్రీ కళాశాల మంజూరైందని,స్థలం లేకపోవడం ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. ఉప్పల్ భగాయత్‌లో ప్రభుత్వ స్థలం 6 ఎకరాల్లో బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో హామీ ఇచ్చిన మేరకు ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఉప్పల్‌లో తప్పకుండా డిగ్రీకళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి, కార్పొరేటర్ ప్రభుదాసు,బీఆర్ఎస్ కైలాస్ పతి గౌడ్, నాయకులు గంధం నాగేశ్వర్ రావు,సూరం శంకర్,సాలార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 18 : జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ), మీడియా సెంటర్‌ను సోమవారం మల్కాజిగిరి-07 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. సెంటర్‌లో మీడియా కోసం అందుబాటులో ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ నాగాంజలి, తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలు షురూ..

మేడ్చల్ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సందడి

మేడ్చల్, మార్చి 18 : పదో తరగతి పరీక్షలు మేడ్చల్‌లో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు కావడంతో విద్యార్థులు 8 గంటల వరకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మేడ్చల్ మండలంలో మొత్తం 12 కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల పరిధిలో 2286 విద్యార్థులు పరీక్ష రాయడానికి ఏర్పాట్లు చేయగా, 2282 విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా శామీర్‌పేట మండలంలో 1405 విద్యార్థులకు 1401 విద్యార్థులు హాజరయ్యారు. ఐదుగురు గైర్హాజరయ్యారు.

కాప్రాలో 125 మంది విద్యార్థులు హాజరు

కాప్రా: కాప్రా పరిధిలోని పదిపరీక్షా కేంద్రాల వద్ద సందడి నెలకొంది. మండలంలో మొత్తం 15 పదవతరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారని, మొత్తం 3140 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, ముగ్గురు గైర్హాజరయ్యారని, 3137 మంది పరీక్షలకు హాజరయ్యారని ఇన్‌చార్జి ఎంఈవో శశిధర్ తెలిపారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

బోడుప్పల్, మార్చి18: చెంగిచర్ల ఆర్టీసీ డిపో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం చెంగిచర్ల ఆర్టీసీ డిపో వద్ద జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి రాజరెడ్డి, అడిషనల్ ప్రధాన కార్యదర్శి గోపాల్, యాదయ్య, సంయుక్త కార్యదర్శి నగేశ్ పటేల్, రీజనల్ కార్యదర్శి శ్రీనివాస్ హాజరయ్యారు. చెంగిచర్ల ఆర్టీసి డిపో స్టాఫ్ అండ్ వర్కర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ డిపో అధ్యక్షుడిగా ఎస్ చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా వెంకటేశ్, కోశాధికారిగా ఎండీ సుల్తాన్ పాషా, కార్యదర్శిగా రమేశ్‌ను ఏక్రీగీవంగా ఎన్నుకున్నట్లు కార్యదర్శి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో నిరంజన్, యాదయ్య, పిఎం రెడ్డి, వెంకటేశ్, యంఎస్ రావు, జంగయ్య, ఇబ్రహిం, యూనియన్‌సభ్యులుపాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

శామీర్‌పేట, మార్చి 18: శామీర్‌పేటలోని ఓ రిసార్ట్స్‌లో పేకాట స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో 8 మంది పేకాట రాయుళ్ళతో పాటు రూ.41 వేలు నగదు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసును శామీర్‌పేట పోలీసులకు, ఎస్‌వోటీ పోలీసులు అప్పగించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

గుర్రాల స్వామి (ఫైల్)

శామీర్‌పేట, మార్చి 18 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం..మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన గుర్రాల స్వామి (35), గ్రామస్తులైన కొండా అశోక్, దొరవారి కృష్ణ, ముగ్గురు కలిసి మల్కచెరువులో శనివారం చేపలు పట్టడానికి వెళ్లారు. అశోక్, కృష్ణ ఇంటికి చేరగా స్వామి ఇంటికి రాలేదు. దీంతో పరిసర ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతుకుతున్నారు. సోమవారం ఉదయం మల్కచెరువులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. శవపంచనామా నిర్వహించిన పోలీసులు మృతదేహం స్వామిగా గుర్తించారు. స్వామి మృతి పట్ల అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా కొండా అశోక్ ఇంటి వద్ద బాధిత కుటుంబీకులువ ఆందోళన చేపట్టారు. పోలీసుల జోక్యంతో ఆందోళన సద్దుమనిగింది.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 18: నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు భాగ్యనగర్ కాలనీకి చెందిన సిద్దు గుండెపోటుతో మృతి చెందాడు. అంత్యక్రియల నిమిత్తం కౌన్సిలర్ అనిత సుధాకర్ రెడ్డి రూ.5 వేలు, కాలనీ అధ్యక్షులు భీమా నాయక్ రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. అంతకు ముందు సిద్ధుభౌతికఖాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నర్సింహ, కిషన్‌నాయక్,భాస్కర్, జనార్దన్‌రెడ్డి, కరుణాకర్, శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ఘట్‌కేసర్,మార్చి18: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ రాజు కథనం ప్రకారం.. పోచారంలో పి.భాస్కర్ గౌడ్ ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు నిఘాపెట్టి పట్టుకున్నారు.అతని నుంచి ఆఫీసర్ ఛాయిస్ క్వాటర్ సీసాలు 15, డక్కన్ బ్లూ క్వాటర్ సీసాలు 38 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ బ్లాస్టింగ్‌ను అడ్డుకున్న పోలీసులు

ఘట్‌కేసర్,మార్చి18: ఘట్‌కేసర్ పోలీస్టేషన్ పరిధిలోని కొండాపూర్‌లో అక్రమ పేలుళ్లను పోలీసులు అడ్డుకున్నారు.ఘట్‌కేసర్ సీఐ సైదులు కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని విజ్ఞాన్ ఎడ్యూకేషన్ సొసైటీ యాజమాన్యం అక్రమంగా జిల్టన్‌స్టిక్స్,డిటోనేటర్స్‌తో ఎలాంటి అనుమతి లేకుండా బ్లాస్టింగ్ చేయడాన్ని ప్రయత్నించగా పోలీసులు సమాచారం అందుకొని అడ్డుకున్నారు.జిల్టన్‌స్టిక్స్16,డిటోనేటర్ 19,టాటా హిటాచ్ ఒకటి,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.స్కూల్ భవనం నిర్మాణంలో భాగంగా పోచంపల్లి నివాసులైన యాదయ్య,మల్లయ్యకు పేలుళ్ల పనిని అప్పగించారు.పేలుళ్లకు అనుమతి తీసుకోకుండా పనులు నిర్వహిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శన

కొండాపూర్, మార్చి 18 : చిత్రకారిణి సంగీత వేసిన పలు చిత్రాలతో సోమవారం మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనకు రచయిత, ఆర్టిస్ట్ అంజు పొద్దార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ రమణారెడ్డిలతో కలిసి ప్రదర్శనలోని చిత్రాలను తిలకించారు. చిత్రాల వివరాలను చిత్రకారిణి సంగీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ ప్రదర్శన ఈనెల 24వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రదర్శనలోని చిత్రాలను తిలకిస్తున్న అంజు పొద్దార్, తదితరులు

రవి రాజ్ రాథోడ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర నేతలు

నూతన నియామకం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 18: జాతీయ బంజారా మిషన్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర లీగల్ అడ్వైజర్‌గా రవి రాజ్ రాథోడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శి రాజయ్య సోమవారం నియమక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర, జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు బాధ్యతాయుతంగా పనిచేసి సంఘాన్ని బలోపేతం చేస్తానన్నారు.గిరిజన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, సంఘం పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలకు మెరుగైన పాలన అందిస్తా..

మేయర్‌గా నియామక పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి వెంకటఉపేందర్‌రెడ్డి

జవహర్‌నగర్, మార్చి 18: ప్రజలకు మెరుగైన పాలన అందజేస్తానని జవహర్‌నగర్ నూతన మేయర్ శాంతికోటేష్‌గౌడ్ అన్నారు. సోమవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జవహర్‌నగర్ నూతన మేయర్ ఎన్నిక నిర్వహించారు. ఈ మేరకు 18మంది కార్పొరేటర్లు మేయర్‌గా శాంతికోటేష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మేయర్‌గా శాంతి కోటేష్‌గౌడ్ ప్రమాణ స్వీకారం చే శారు. ఈ సందర్భంగా శాంతికోటేష్‌గౌడ్ మాట్లాడుతూ జవహర్‌నగర్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. మేయర్ ఎన్నికకు సహకరించిన కార్పొరేటర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సగరులకు అండగా ఉంటా

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రజతోత్సవ వేడుకలో సగర సంఘం ప్రతినిధులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

మియాపూర్ , మార్చి 18 : సగర మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాధి కల్పన పరమైన అవకాశాలతో వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సమాజంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వారు సైతం అన్ని రంగాలలో రాణించేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివేకానందనగర్ డివిజన్ గుట్ట షిరిడి హిల్స్‌లో జగిద్గిరిగుట్ట సగర ఉప్పర మహిళ సంఘం, సగర ఉప్పర యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రజతోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర మహిళలకు స్వయం ఉపాధి ఆర్థిక స్వావలంబన నిమిత్తం త్వరలో 50 కుట్టు మిషన్‌లను అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతకు కృషి చేస్తానని, సగరుల అభివృద్ధికి తన పూర్తి తోడ్పాటు ఉంటుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ తొలి సీఎం సగరులకు తెల్లాపూర్‌లో విలువైన స్థలాన్ని సైతం ఇచ్చినట్లు గుర్తు చేశారు. సంఘం అభివృద్ధితో పాటు సామాజిక కార్యక్రమాలలోనూ సగరులంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారావు, సగర ట్రస్ట్ బోర్డు చైర్మన్ మారుతీ సాగర్, సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, కొండయ్య సాగర్, శ్రీనివాస్, మహిళా సంఘం ప్రతినిధులు కుసుమసాగర్, శాంతిసాగర్, జ్యోతి సాగర్ , మురళీ, శేఖర్, సంపత్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత చింతనతో మానసిక ప్రశాంతత

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్,మార్చి18: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి గోదావరిహోమ్స్ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్‌గౌడ్, గుమ్మడి మధుసూదన్‌రాజు, నరేందర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

*కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలో భ్రమరాంభిక మల్లికార్జునస్వామి దేస్థానంలో జరిగిన జాతర ఉత్సావాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో పాటు చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 18 : కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లోని శ్రీనల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. సోమవారం నిర్వహించిన ఈ వేడుకలకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామదేవత నల్లపోచమ్మ ఆశీస్సులతో కూకట్‌పల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, సత్యంశ్రీరంగం, శేరి సతీశ్‌రెడ్డి, తూము వేణు, సత్తయ్య, రమేశ్, గోవింద్, యాదగిరి, కృష్ణ, సురేశ్, సత్యనారాయణ, కృష్ణ వేణి, పుష్పారెడ్డి, రమాదేవి, జ్యోతి, అనిత, రజిత, దిలీ ప్, భారతమ్మ,పాల్గొన్నారు.